# లయన్స్ క్లబ్ సేవలు ముందుకు తీసుకెళ్లాలి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** లయన్స్ క్లబ్ కల్వకుర్తి ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా మాజీ గవర్నర్లు జూలూరు రమేష్ బాబు, జూలూరు రఘులు కోరారు. సోమవారం పట్టణంలోని లయన్స్ భవనంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా, గత సంవత్సర కాలంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలను చర్చించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవలు ప్రజలకు అందించాలని రమేష్ బాబు, రఘు లు కోరారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా చిగుళ్ల పల్లి శ్రీధర్, కార్యదర్శిగా కల్మిచెర్ల గోపాల్,కోశాధికారిగా మిరియాల శ్రీనివాస్ రెడ్డి ని ఎనుకున్నారు. ఈ కార్యక్రమంలో, గౌరవ సభ్యుడు బచ్చు రామకృష్ణ, క్లబ్ కోశాధికారి గోవిందు శ్రీనివాస్ క్లబ్ సభ్యులు పాపిశెట్టి శ్రీనివాస్, సతీష్ గుప్తా, దుగ్గి వెంకటేష్, గుబ్బ కిషన్, మయూరి వేణు, జూలూరు సత్యం రవి గౌడ్ గణేష్, జూలూరు ప్రకాష్, అప్పాయిపల్లి శ్రీనివాస్ సాత వెంకటేశ్వర్లు సురేందర్ రెడ్డి, గోవింద్ కృష్ణయ్య, శివా జగదీశ్వర్ బుచ్చయ్య, శర్మ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు 30 గొర్రెలు మృతి

– గొర్ల కాపరికి తృటీలో తప్పిన పిడుగు ప్రమాదం



**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం చిల్లపల్లి గ్రామానికి చెందిన పుట్ట పోచయ్య తండ్రి మహంకాళి రోజు వారీ విధంగానే గొర్ల మేత కొరకు పోచయ్య తన కాపరి గోపు గంగయ్య తో కలిసి చిల్లపల్లి గ్రామ సమీపంలో ఉన్న సిరిపురం గోదావరి నది ఒడ్డుకి గొర్లను మేతకు తోలుకొని వెళ్లగా సోమవారం సాయంత్రం 5 గంటల సమయంలో వాతావరణ మార్పు వర్షం కారణంగా ప్రకృతి పిడుగు పాటు కు పోచయ్య కు చెందిన 30 గొర్లు అక్కడికక్కడే చనిపోయాయి.అక్కడే ఉన్న గొర్ల కాపరి పుట్ట పోచయ్య కళ్ళు ఒకే సారి మూతలు పడి స్పృహ కోల్పోయి పడిపోయారు. అక్కడే ఉండి గొర్ల మేపుతున్న మరో గొర్ల కాపరి గోపు గంగయ్య వెంటనే పోచయ్య కుటుంబ సభ్యులకు గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు పుట్ట పోచయ్య ను హాస్పిటల్ కి తరలించారు. చనిపోయిన 30 గొర్ల విలువ సుమారుగా 3 లక్షలు కలవని ప్రభుత్వం వెంటనే పిడుగు పాటు కారణంగా చనిపోయిన పోచయ్య గొర్లకు ప్రభుత్వం 3,00,000/- ల రూపాయల నష్టం పరిహారం చెల్లించాలని మంథని యాదవ సంఘం మండల అధ్యక్షులు పర్శవేన మోహన్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.

## ఐక్యత ఉచిత మొబైల్ ఆరోగ్య సేవలు

నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో విలక్షణమైన ఆరోగ్య సేవల దిశగా ముందడుగు ద్వారా అత్యాధునిక మెడికల్ టెక్నాలజీతో,గ్రామ గ్రామాన ఆరోగ్య సంరక్షణకు మొబైల్ హెల్త్ క్లినిక్ సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.మొబైల్ హెల్త్ క్యాంప్ ద్వారా ప్రజలకు లభించే సేవలు ఉచిత డాక్టర్ కన్సల్టేషన్,ఆరోగ్య పరీక్షలు డయాగ్నోస్టిక్ టెస్టులు చేసి వ్యాధి నివారణ ప్రారంభ దశలోనే వ్యాధుల్ని గుర్తించడం ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ఆరోగ్య సేవలు అందరికీ ఉచితంగా అందుబాటులోకి తేవడం జరుగుతుందని అన్నారు. కాబట్టి అందరం కలసి ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మిద్దాం అని, త్వరలోనే ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ తేదీలు ప్రకటిస్తాం అని ఆయన అన్నారు.

## మాజీ ఎంపీపీ మణెమ్మ నిరంజన్ కుటుంబానికి పరామర్శ

మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వంగూరు మండలం మాజీ ఎంపీపీ నిరంజన్ భార్య మణెమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న తరుణంలో కల్వకుర్తి పట్టణ కేంద్రంలో నివాసముంటున్న మాజీ ఎంపీపీ మణెమ్మ నిరంజన్ కుటుంబని పరామర్శించారు నిరంజన్ భార్య మణెమ్మ అనారోగ్యంతో ఉండడం తో ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పరామర్శించారు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకొని తనవంతుగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ,సర్పంచ్ ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహారెడ్డి కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సత్యం, మాజీ చైర్మన్ శ్రీశైలం గుప్త మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ గుప్తా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్,మాజీ ఎంపీటీసీ లచ్చి రామ్ నాయక్, శ్రీను గుప్తా, మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాజ్యసభ నేత మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జన్మదిన కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు తెల్గమల్ల జగన్ ముఖ్య అతిథిగా పాల్గొని కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఒకరికీ ఒకరు కేకు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, మాజీ ఎంపీపీ అనిత విజయ్ శ్రీనివాస్ రెడ్డి, అలీ యువజనకాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కొండల్ రెడ్డి సురేష్ నాయక్ కరీం రాష్ట్ర కార్యదర్శి ఫరీద్ కుమార్ గౌడ్, పుసలి వెంకటేష్, శ్రీను నాయక్ ,బద్ది వెంకటేష్, రఫీ, వెంకట్ రెడ్డి కాలే మల్లయ్య రజాక్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ 16వ రీజినల్ సెంటర్ ప్రారంభం





యువతకు శిక్షణతో పాటు

నైపుణ్యతతో ఉద్యోగ అవకాశాలు.

టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.

**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** జయశంకర్ భూపాలపల్లిలోని భాస్కర్ గడ్డ వద్ద టాస్క్ తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా,ఐ టి ఈ పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ,రెవెన్యూ,గృహ నిర్మాణ సమాచార శాఖా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ తో పాటుకార్యక్రమంలోపాల్గొన్న.టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా, టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి టాస్క్ రీజినల్ సెంటర్ గురించి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ, నేటి యువతకు నైపుణ్య శిక్షణ చాలా అవసరం, ఉద్యోగాలు వస్తున్నా నైపుణ్యం లేక ఉద్యోగంలో నిలబడలేక పోతున్నారని,ముఖ్యంగా సామాన్య కుటుంబాల యువతకు ఇది ఒక సువర్ణా అవకాశమని, ఈరోజుల్లో ప్రతి విద్యార్థికి నైపుణ్య శిక్షణ చాలా అవసరం,ఈ కేంద్రం ద్వారా యువతకు ఐ టి రిటైల్ ఫార్మసీ హెల్త్‌కేర్ ఫినాన్షియల్ సర్వీసెస్ వంటి చాలా రంగాల్లో శిక్షణ లభిస్తుందని,మార్కెట్ అవసరాలకు తగ్గట్టుగా శిక్షణ ఇవ్వడం,ఇండస్ట్రీతో ఒప్పందాల ద్వారా ప్లేస్ మెంట్ అవకాశాలు కల్పించి రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచేందుకు టాస్క్ కృషి చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో,టాస్క్ సి.ఓ.ఓ శ్రీకాంత్ సిన్హా తో పాటు రీజినల్ హెడ్ సవీన్ రెడ్డి టాస్క్ ప్రతినిధుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాలు చదవడం ద్వారా భాషా నైపుణ్యం తో పాటు జ్ఞాపకశక్తి మెరుపు పడుతుంది

కల్వకుర్తి సీఐ నాగార్జున



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో నవ తెలంగాణ దినపత్రిక వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ను సందర్శించిన కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున, సబ్ ఇన్స్పెక్టర్ మాధవరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,నపుస్తకాలు చదవడం వల్ల వ్యక్తిత్వ వికాసం తో పాటు,మెరుగైన భాషా నైపుణ్యాలు, జ్ఞాపకశక్తి మరియు ఏకాగ్రత మెరుగుపడతాయని అన్నారు. అలాగే, ఒత్తిడి తగ్గి, జ్ఞానం పెరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కె వి పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్శ రాములు, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## రఘునందన్ సింగ్ ని పరామర్శించిన ఎం.ఎస్.రాజ్ ఠాగూర్



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** హైదరాబాద్‌లోని లక్డీకాపూల్ గ్లెన్ ఈగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రఘునందన్ సింగ్ ని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ పరామర్శించారు. తండ్రికి ప్రాణదానం చేస్తూ తన లివర్‌ను దానం చేసిన రుద్రేశ్వర్ సింగ్ వీరత్వానికి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అభినందనలు తెలిపారు. రఘునందన్ సింగ్ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వైద్యులితో మాట్లాడి ఆయనకు ఉత్తమ వైద్యం అందించేందుకు ఆసుపత్రి యాజమాన్యాన్ని కోరారు,ఈ సందర్భంగా, రఘునందన్ సింగ్ కుటుంబ సభ్యులను సైతంధైర్యపరిచి, వారి పట్ల తన సంపూర్ణ మద్దతు వ్యక్తం చేశారు. వీరి వెంట రామగుండం కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఠాకూర్ బలవన్ సింగ్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటా

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం లోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన గోవిందు శీను అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది. ఈ విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ అండగా ఉంటానని 3000 వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఆయనతో పాటు శెట్టి రాజశేఖర్ 2,000 వేలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, బొడ్డే కిషన్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి శివ కుమార్ గౌడ్,ఏదుల మచ్చేందర్, వెంకట్,జంగయ్య,పవన్ వాల్మీకి,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ని సన్మానించిన మార్కెట్ చైర్మన్ యాట గీత నరసింహ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తల్ మండలంలోని మైసిగండి మైసమ్మ దేవాలయంలో అమనగల్ మార్కెట్ ఛైర్మన్ యాట గీత నరసింహ మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి అమ్మ వారిని దర్శించుకున్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఈ సందర్భంగా స్వాగతం పలికి శాలువతో సన్మానం చేసిన మార్కెట్ కమిటి చైర్మన్ యాట గీతా నరసింహ, మరియు నాయకులు జవహర్ లాల్, చెన్నయ్య, శ్రీను, రమేష్, శ్రీను, హీరాసింగ్, ప్రవీణ్, తులసీరామ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

